87.

విషయము నెం. 137 :

ఉద్యోగభవన్‌కు చెందిన గ్రౌండు ఫ్లోరు మరియు 3 ఫ్లోర్ల నిర్మాణము పూర్తిగావింపబడినది. గ్రౌండు ఫ్లోరు, షాపుల కొరకు, మిగిలిన 3 ఫ్లోరులను ఆఫీసుల కొరకు ఉపయోగించ తగునని నిర్ణయించబడినది.

షాపులకు చెందిన వేలంను తే/8-7-86దీ మరియు తే/27-10-86దీ జరుపబడినది. ఈ విషయమునకు సంబంధించిన వేలం, బోర్డు వారికి సమర్పించబడినది. ఉద్యోగభవన్‌లో రాష్ట్ర కేంద్ర కార్యాలయ కేటాయింపు విషయముపై కొన్ని షరతులను విధించ తగును

అద్దె నిర్ణయించు విషయముపై, స్థలము విలువ, నిర్మాణము విలువ, నిర్మాణము కొరకు తీసుకొన్న అప్పు ఈ పరిగణలో తీసుకొనవలెను. ఇంతేకాక, ఏ.పి. ఫండమెంటల్ రూల్సు రూల్సు సెక్షన్స్ 203, మరియు 204, (రూలు 45బి)లో అద్దె నిర్ణయించిన పద్ధతి, మరియు జి.ఓ.నెం.1183, ఎం.ఏ.తే/9-11-81దీలో పేర్కొన్న ప్రకారం లోకల్ రేటును పరిగణలో తీసుకొనవలెను.

పై పేర్కొన్న విషయములన్నియు కూలంకషముగా పరిశీలించి ఈ దిగువ పేర్కొన్న షరతులను విధించ తగినవిగా భావించబడినవి.

1. కేంద్ర రాష్ట్ర కార్యాలయములకు చ.అడుగునకు రూ.3-50 లకు అద్దె.
2. కేటాయింపునకు పూర్తిమే ప్రాముఖ్యత లేక, ఆఫీసరు సమితి.
3. కాని లేక ప్రైవేటు కార్యాలయములకు చ.అడుగునకు రూ.4/- ప్రకారం అద్దె.
4. సెక్యూరిటీ, డిపాజిట్‌గా రూ.10,000/-లు చెల్లించుట మరియు 3 నెలల అద్దె అడ్వాన్సుగా చేయుట.
5. పై పేర్కొన్న సెక్యూరిటీ డిపాజిట్ మరియు 3 నెలల అద్దెపై ఎలాంటి వడ్డీ యివ్వబడదు.
6. కార్యాలయపు పార్టిషన్ విషయములో కేటాయింపు దారులే ఖర్చు భరించవలెను
7. కార్యాలయము ఖాళీ చేయునపుడు ఉపయోగించిన పార్టిషన్ మెటీరియల్ కేటాయింపుదారులు పొందగలరు కాని పార్టిషన్ చేయునపుడు కార్యాలయమునకు నష్టము కలిగించకూడదు.
8. ఫాన్స్, లైట్స్ మరియు ఏ.సి.ప్లాంట్ వారే సమకూర్చుకొనవలెను ఈ విషయమున సూపరింటెండింగు ఇంజనీరు/ఎగ్జిక్యూటివ్ యింజనీరు గారిని సంప్రదించవలెను.
9. పార్టిషన్ ఉపయోగించిన స్థలము కార్పెట్ ఏరియాలో మినహాయించబడదు.

/యింకావుంది/

10. అద్దె ప్రతి నెలా 10 తారీకులోగా చెల్లించవలెను తరువాత చెల్లించినచో 12 శాతం వడ్డీ చార్జి చేయబడును.

11. ప్రతి మూడు సంవత్సరములకొకసారి అద్దె పెంచబడును

12. కార్యాలయము ఖాళీ చేయవలసిన, కేటాయింపు దారులుగాని ఉడా గాని 3 నెలల నోటీసు యివ్వవలెను.

13. నోటీసు లేకుండా ఖాళీ చేసిన, 3 నెలల అద్దె (అడ్వాన్సుగా యిచ్చినది) ఉడాకు జమ చేయబడును. ఉడా నోటీసు యివ్వని యెడల 3 నెలల అద్దెకేటాయింపు దారులకు యివ్వవలసి యుండును.

14. వాటర్ చార్జీలు మరియు కరెంటు ఛార్జీలు కేటాయింపు దారులే భరించవలెను.

15. కార్యాలయదారులు ఉడా సూపరింటెండింగు ఇంజినీరు గారి అనుమతి లేకుండా ఏలాంటి మార్పు చేయకూడదు.

16. కార్యాలయ టాయిలెట్ల పరిశుభ్రత విషయమును నగరాభివృద్ధి సంస్థ చేపట్టుటకు దీనికి చ.అ.నకు 15 పైసలు చార్జి చెల్లించవలసియుండును.

17. నేమ్ బోర్డు కేటాయింపు దారులే భరించవలసి యుండును. యస్.ఇ./డి.ఇ. గారిని సంప్రదించవలసి యుండును

18. అన్ని విషయములలో ఉడా ఉపాధ్యక్షుల నిర్ణయమే చెల్లును.

పైవిధి/

పై షరతులను ఆమోదించవలసినదిగా బోర్డు వారిని కోరడమైనది.

137